**102 (New Syllabus)**

**(TS)**

C

Total No. of Questions - **16**

Total No. of Printed Pages - **4**

Regd. No. | | | | | | | | | | |

## Part - II

## TELUGU, Paper - I

## (Second Language)

***Time : 3 hours*** ***Max. Marks : 100***

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలను వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ కింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1 × 6 = 6

a) అమ్మా మన్ను దినంగ నే శిశువనో ............. దండింపవే.

b) నోచిన తల్లిదండ్రికి ..................... కరుణా పయోనిధీ.

**II.** ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

a) యయాతి, దేవయానిల వివాహ ఘట్టాన్ని వర్ణించండి.

b) రామప్ప పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

**III.** ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

a) 'అంతరంగం' పాఠంలో వర్ణించబడిన దేశభక్తి భావాలను పేర్కొనండి.

b) ఒద్దిరాజు సోదరుల బహుభాషా పాండిత్యాన్ని రాయండి.

**IV.** ఈ కింది ప్రశ్నలలో రెండింటికి 20 పంక్తులలో సమాధానాలు రాయండి. 2 × 4 = 8

a) ఖైదీ మల్లయ్య దుఃఖం వెనకవున్న పరిస్థితులను తెలుపండి.

b) 'జై జవాన్' కథ ద్వార రచయిత అందించే సందేశాన్ని వివరించండి.

c) 'పండగబట్టలు' కథ ఆధారంగా తల్లిదండ్రుల పట్ల పిల్లలకు ఉండాల్సిన బాధ్యతలను చర్చించండి.

d) మోటుమనిషి కథ ద్వారా రచయిత అందించిన సందేశాన్ని వివరించండి.

V. ఈ కింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

a) వార్త నిర్వహింపవలయుఁ బతికి

b) నందుడేమిసేసె నందితాత్మ

c) నెలతుక తలఁద్రాలుపోసె నేర్పుదలిర్పన్

d) నదుల గుండెల్ని కలుపుదాం రండి!

VI. ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2 × 3 = 6

a) ప్రభుత్వానికి మేలుచేసే ఉద్యోగుల విషయంలో రాజు ఏవిధంగా వ్యవహరించాలో వివరించండి.

b) శ్రీకృష్ణుని నోటిని పరీక్షించిన యశోద ఏమి దర్శించెను?

c) కంచెర్ల గోపన్నను గురించి రాయండి.

d) మత్తడి వలన ఉపయోగమేమిటి?

VII. ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2 × 3 = 6

a) తెలుగులోని జీవిత చరిత్రలను తెలుపండి.

b) వ్యవసాయ రంగానికి సుమిత్రాదేవి చేసిన సేవలు వివరించండి.

c) ఓరుగల్లు శిల్పకళా సంపద గురించి శేషాద్రి రమణ కవులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తెలపండి.

d) డా॥ రుక్నుద్దీన్ పరిచయం రాయండి.

VIII. ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశకవులు/రచయితలు) 2 × 3 = 6

a) నన్నయ కవితా లక్షణాలను వివరించండి.

b) బిరుదురాజు రామరాజు పరిచయాన్ని రాయండి.

c) డా॥ఎన్ గోపి రచనలను పేర్కొనండి.

d) పి. వి. నరసింహారావు ప్రత్యేకత ఏమిటి?

IX. ఈ కింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. (పద్యభాగం నుండి) 5 × 1 = 5

a) భాగవతంలోని స్కంధము లెన్ని?

b) కాకతీయుల జలవిధానంలో ప్రధానమైనదేమిటి?

c) "రక్కసి యొజ్జ" ఎవరు?

d) నన్నయ ఎవరి ఆస్థాన కవి

e) "కరుణా పయోనిధీ" అంటే ఏమిటి?

f) ప్రభుత్వ ఆదాయంలో ఎంత భాగం ఖర్చు చేయాలి?

g) దాశరథి శతకం ఎవరు రచించారు?

h) చెరువుల ఒంటినిండా జరిగిన దురాక్రమణ లేమిటి?

**X.** ఈ కింది వాటిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (గద్యభాగం నుండి) **5 × 1 = 5**

a) ఇనుగుర్తి నుండి వెలువడిన పత్రిక ఏది?

b) వెయ్యిస్తంభాల గుడిని ఎవరు నిర్మించారు?

c) గాంధోళిగాడు అంటే ఎవరు?

d) భారతదేశంలో ఎవరి జీవిత చరిత్ర ప్రసిద్ధి గాంచింది?

e) తెలంగాణలో ఎన్ని రకాల భూములున్నాయి?

f) భగత్‌సింగ్ తండ్రి పేరేమిటి?

g) బిరుదురాజు రామరాజు జన్మస్థలం ఏది?

h) సుమిత్రాదేవి ఎవరి పేరుమీద కాలనీ కట్టించారు?

**XI.** ఈ కింది వానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. **5 × 1 = 5**

a) నీవు చదువుతున్న కళాశాల ప్రత్యేకతను గురించి తల్లిదండ్రులకు లేఖ రాయండి.

b) మీ ప్రాంతలోని కరెంట్ కోత సమస్య గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

**XII.** ఈ కింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధి పేరు సూత్రం రాయండి. **4 × 3 = 12**

a) లలితాంగి
b) అదేమి

c) నరేంద్రోత్తము
d) పోయెదమెక్కడికైన

e) రస్యైక
f) నోరుదెరచి

g) ప్రత్యుద్గతుండు
h) కోలాటం

**XIII.** ఈ కింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. **4 × 2 = 8**

a) త్రిలోకములు
b) ఘోరభయము

c) అలరుంబోడి
d) పర్వతవనములు

e) పరధనము
f) క్షీరసాగరము

g) శుకయోగి
h) అసాధ్యము

**XIV.** ఈ కింది అంశాలలో ఒకదానిని గురించి వ్యాసం రాయండి. $1 \times 5 = 5$

a) యువత పై ప్రసార సాధనాల ప్రభావం

b) పండుగలు – ప్రాముఖ్యం

c) మాతృభాష – తెలుగు

**XV.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. $5 \times 1 = 5$

a) All the glitters are not gold.

b) Reading books is a good habit.

c) Character is the greatest wealth.

d) Work hard to reach the destiny.

e) When student neglects his studies he will fail in his examinations.

**XVI.** ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $5 \times 1 = 5$

గత ఒకటిన్నర శతాబ్దాలుగా తెలంగాణ వారికందరికీ అవధాన విద్య బాగా పరిచితమ్మైంది. అందువల్ల అవధానాన్ని గురించి కొత్తగా విపుల పరిచయం అవసరంలేదు. మాడభూషి వెంకటాచార్యులు అనే ఆధునిక యుగానికి చెందిన 'పండితుడు అవధాన ప్రక్రియకు ఆరంభకుడని చెబుతారు. అయితే పద్మనాయక లేదా కాకతీయ యుగానికి చెందినవాడుగా భావిస్తున్న శాకల్య మల్లన అవధాన విద్యను ఆరంబించాడని మరికొందరు పరిశోధకుల అభిప్రాయం. చతుర్భాషా కవితా పితామహుడనే పేరున్న శాకల్య మల్లన "ఉదార రాఘవం" అనే కావ్యాన్ని రచించాడు తెలంగాణలో పలు సంస్థానాలు అవధాన విద్యను ప్రోత్సహించాయి స్థానికేతర అవధానులను కూడా తెలంగాణ అవధాన ప్రేమికులు సాదరంగా ఆహ్వానించారు శేషాద్రి రమణ కవులు ఈ నేపథ్యంలోనే నిజాం రాష్ట్రానికి వచ్చారు. తిరుమల బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు, గద్వాల సంస్థాన పండిత మండలిలో ఉన్న రోజుల్లో తిరుపతి వెంకటకవులు అక్కడ అవధాన విద్యను ప్రదర్శించడానికి వచ్చారట. స్వతహాగా అవధాని కూడా అయిన బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు తమ పాండిత్య బలంతో తిరుపతి వెంకటకవుల్ని బాగా నిలువరించగలిగారనే కథ ప్రచారంలో ఉంది. శాకల్య మల్లన అవధాన విద్యాప్రదర్శనకు సంబంధించిన నిర్దిష్ట చారిత్రక ఆధారాన్ని ఇంకా ఆవిష్కరించవలసి ఉంది.

a) అవధాన ప్రక్రియ ఆరంభకుడు ఎవరు?

b) శాకల్య మల్లన ఎవరి కాలానికి చెందినవాడు?

c) శాకల్య మల్లనకు గల బిరుదు ఏది?

d) అవధానం నిమిత్తం తెలంగాణకు వచ్చిన కవు లెవరు?

e) తిరుపతి వెంకట కవుల్ని నిలువరించిన అవధాని ఎవరు?